# సత్యవాక్కు

క్రైస్తవ మాస పత్రిక

THE WORD OF TRUTH

# రేడియో శ్రీలంకద్వారా క్రీస్తు సంఘముల కార్యక్రమములు

తెలుగు : సత్యవాణి (The Voice of Truth)
ప్రతి ఆది, మంగళ, గురు, శుక్ర, శనివారాల్లో
మధ్యాహ్నం 2-30 గంటలకు.

తమిళం. : సత్యవాజి (The Way of Truth)
మంగళవారం - 5-30 p.m.
గురువారం }
ఆదివారం } - 6-45 p.m.

మలయాళం : The Voice of Truth
మంగళ, శుక్రవారాలు 8-45 p.m.

కన్నడ : The Voice of Truth
ఆదివారం - 1-45 p m.

హిందీ : సత్యసుసమాచార్
మంగళ, గురు, శుక్రవారాలు 9-00 p.m.
ఆదివారం - 12-45 to 1-00 p.m.

ఇంగ్లీషు : The Voice of Truth
సోమవారం - 9-00 p.m.
శుక్రవారం - 7-45 p.m.

---

ఈ కార్యక్రమాలను అందరు వినండి. అందరికీ విన్పించండి.

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.O. Box 80, KAKINADA, A.P. 533 001

Editor: J.C. CHOATE

Managing Editor: JOSHUA GOOTAM

Pleading for Restoration of First Century Christianity

సంపుటి 10 | ఆగష్టు 1989 | సంచిక 1

## సంపాదకీయము

### రెండో దశాబ్దంలో సత్యవాక్కు

ఈ సంచికతో సత్యవాక్కు మొదటి దశాబ్దాన్ని పూరించుకొని, రెండో దశాబ్దంలోకి అడుగిడుచున్నది. గత 120 మాసములలోను ఎక్కడా విడువకుండా ఈ పత్రిక ప్రతినెల వెలువడింది. మరియు సకాలానికే వెలువడింది. మధ్యలో ఒకటి రెండు నెలలు ప్రచురింపబడక పోవుటగాని, లేదా రెండు మూడు సంచికలను కలిపి ఒకే సంచికగా ప్రచురించడంగాని ఎన్నడు జరుగలేదు. 1979 ఆగష్టులో యిది మొదట వెలువడినప్పుడు రెండువేల గృహాలను దర్శించుకొన్నది. 1989 ఆగష్టులో యిది ఐదువేల గృహాలను దర్శిస్తున్నది. సగటున నెలకు 4000 కాపీలు ముద్రించబడియుంటే గత 120 మాసములలోను 4, 80, 000 కాపీలు ముద్రించబడిన వన్నమాట! ఇంత క్రమంగా, సకాలానికి సత్యవాక్యమును అందజేయుచున్న పత్రిక ఆంధ్ర క్రైస్తవ లోకానికి వేరొకటి లేదనుట అతిశయోక్తి కాదు.

సత్యవాక్కు విజయానికి, క్రమశిక్షణకు, క్రమముకు దేవునికే స్తుతి మహిమఘనతలు కలుగును గాక!

గత దశాబ్దమంతా ఈ పత్రికా ముఖంగా క్రైస్తవ లోకాన్ని గజిబిజి చేయుచున్న అనేక అబద్ధ బోధలను ఎత్తి చూపించాము. సత్యమార్గాన్ని చాటించాము. సత్యసువార్త నందించే వారి చేతుల్లోను నోళ్లలోను సత్యవాక్కు నుంచగలిగాము. ఈ పత్రిక నందుకొనే 5 వేలమందిలో ఎక్కువమంది బోధకులు, ఉపాధ్యాయులు మొదలైనవారే. సత్యవాక్కు అందించే పాఠాలను చదివి యితరులకు వారు బోధించేవారు; బోధిస్తున్నారు. ఈ రీతిగా భారతదేశ క్రీస్తు సంఘానికి సహాయపడగలిగినందుకు మేము హర్షిస్తున్నాం, దేవుని స్తుతిస్తున్నాం.

సత్యవాక్కు సత్యవాక్యమును ప్రకటించడానికి అంకితం చేయబడింది. ఈ గొప్పపనిలో అనేక మంది సహోదరులు తమ వ్యాసములను, ప్రసంగములను, గేయములను పంపుటద్వారా మాకు సహాయపడినందుకు వారికి మా కృతజ్ఞతాభివందనములు సమర్పించుచున్నాము. అంధకారశక్తుల నెదుర్కొనడానికి మాతో సహకరించిన వారందరిని దేవుడు దీవించునుగాక! క్రీస్తువారు మరల వచ్చువరకు ఈ పోరాటాన్ని కొనసాగిద్దాం, విజేయులమౌదాం.

సత్యవాక్కును చదువుటద్వారా నూతన నిబంధన సత్యాన్ని గ్రహించి పలుచోట్ల క్రీస్తుసంఘములను నెలకొల్పిన సోదరులు లేకపోలేదు. రాబోవు దినాల్లో ఈ పత్రిక ఈ విషయంలో మరింత సహాయకారి కాగలదని నిరీక్షిద్దాం. క్రీస్తుసంఘములను నాటుట, నాటబడిన వాటిని బలపర్చుట సత్యవాక్కు ధ్యేయం.

గత దశాబ్దమంతటిలోను సత్యవాక్కు గుంపులకు మతాలకు ప్రాధాన్యత నీయలేదు. సరిగదా నేటి క్రీస్తుసంఘాలలో ఆత్మీయ

బలముపై గాక, ఆర్థిక సాంఘిక బలముపై నెలకొల్పబడుచున్న ఆధునిక గుంపుతత్వాన్ని ఎత్తి చూపించుటకిది ప్రయత్నం చేయగలదు. భారతదేశపు క్రీస్తు సంఘము క్రీస్తు సువార్తను చాటుట మాని సాంఘిక సువార్తను (Social Gospel) చాటే ప్రమాదమున్నది. ఈ ప్రమాదమును గుర్తించి సంఘము అప్రమత్తతతో యుండుట మేలు.

సత్యవాక్కును ఇంచుమించు ఐదువేల మంది ప్రతినెలా అందుకొనుచున్నను, వీరిలో సగము మంది దీనిని ఉచితంగానే పొందుచున్నారు. మిగిలిన వారు ఎప్పుడో ఒకసారి 10 లేక 15 రూపాయలు సత్యవాణి పుస్తకాలకై పంపిన వారే. అయితే బహు కొద్ది మంది మాత్రం ఈ పత్రికను ఆదరిస్తు కొద్ది మాత్రపు ఆర్థిక చేయూతను క్రమంగా యిచ్చుచున్నారు. సత్యవాక్కు విజయానికి ప్రార్థన పూర్వకంగాను, ఆర్థికంగాను, ఈ రెండు విధాలుగాను సహాయపడిన వారందరికి మా కృతజ్ఞతలు. అయినా, ఈ పత్రిక మీది. దీనిని పోషించే బాధ్యత మీది. సత్యవాక్కు కావాలని అడిగే వారందరికి మేము పంపించలేకపోవుచున్నాం. అయితే మీ ఆర్థిక సహాయం ఉంటే అతి స్వల్ప కాలంలోనే దీనిని పదివేల గృహాలకు పంపించగలం.

సత్యవాక్కులో ప్రచురించడానికి మా వ్యాసాలు పంపవచ్చా అని కొందరు అడుగుచుయుంటారు. మీరు క్రీస్తు సంఘస్థులై యుండి, సత్యవాక్యముతో సమన్వయించి వ్రాయగలిగితే తప్పక మీ వ్యాసాలు, గేయాలు మాకు పంపించవచ్చును. ఈ పత్రిక రెండో దశాబ్దంలో అడుగిడుచుండగా యిది నానాటికి అభివృద్ధి చెందునట్లును, అనేక వేల మందికి యిది ఆత్మీయవిషయాల్లో సహాయకారి కాగల్గునట్లును, తెలుగు క్రీస్తు సంఘాలు ఆత్మ కలిగించు ఐక్యతను సాధించుటకు దోహదకారి కాగల్గునట్లును ప్రార్థించ మనవి.

## మనము సువార్త వ్యాప్తి చేయువారముగ నున్నామా?

### ( Are we Evangelistic ? )

క్రైస్తవులముగా, ప్రభువు సంఘ సభ్యులముగా మనము క్రీస్తు ఎదుటను సహోదరుల యెదుటను యెట్లున్నామో యని మాటి మాటికి మన జీవితాలను నిశితముగ పరీక్షించుకొనవలసిన అవసర మున్నది. మన గురియేదో, మన పని యేమిటో, మనము ఫలించ వలసిన ఫలమేమిటో మన భవిష్యత్ కార్యక్రమా లేమిటో మనం నిర్ణయించుకొనవలసిన అవసరమున్నది. మనం లోక సంబంధమైన విషయాలలో మునిగి ఉంటే తప్పిపోయిన వారి జాబితాలో మన్నట్లు పిలువబడుదుము.

మనము జాగ్రత్త పడకపోయిన యెడల సులభంగా జయించ బడుదుము. మన విషయంలో మనమే తృప్తిపడుచున్నాము. మనం చెడ్డవారము కామని, సహజంగా మంచివారమని, నిజాన్నే చెప్పు చున్నామని, యిలాంటి విషయాలు మన చుట్టు ఉండాలని భావిస్తాం. మనం క్రైస్తవులము కనుక ఆరాధనకు వెళ్ళుచున్నాము. కాని మనము ఎదుగుచున్నామా? ఎవరికైనా మనం బోధించుచున్నామా? మన సహచరులపై మన మంచి ప్రభావం ఎంతవరకు ఉన్నది? మనం ఫలించుచున్నామా? భవిష్యత్తులో మన పథకం ఏమిటి? ఒక సంవత్సర పథకమా లేదా 5 సంవత్సరాల పథకమా?

### సంఘ కృషి ఎట్లున్నది?

నీవు సభ్యుడవుగానున్న సంఘము విషయానికొస్తే ఆ సంఘము ఏమి చేయుచున్నది? ఆదివారం ఆరాధనకు కూడుకొనుట దాని ఉనికి యందు చాలా ముఖ్యమైన ప్రయోజనము. దానికెట్టి నాయకత్వము కలిగియున్నది? నీవందు ఒక నాయకుడివా? సంఘము యొక్క పనిని

గూర్చి చర్చించుకొనే సమయంలో నీవందు నాయకుడిగా వున్నావా? పని విస్తరింపచేయడానికి ఎట్టి పథకాలు, ఎట్టి గురిని కలిగియున్నావు? నీవు బైబిలు తరగతులను జరిగించుచున్నావా? అవి ముందుగా సిద్ధపడి జరిగించేవా లేక ఏదో కొన్ని విషయాలతో కూడిక స్థలానికి వచ్చి జరిగించేవా? సభ్యులందరిలో సామర్థ్యాన్ని కలిగించి వారిని ఉపయోగించి చేసే ప్రయత్నమా? ఆ ప్రాంతంలో వ్యాధిగ్రస్తులను, అవిశ్వాసులైన సభ్యులను, ప్రజలను దర్శించే కార్యక్రమాన్ని నీవు కలిగియున్నావా? సువార్త కూటములు జరిగించుటకు నీవు ఎట్టి పథకాలను కలిగియున్నావు? అట్టివి జరిగించుట వలన ప్రయోజనమేమిటి? సభ్యులకు వినోదాన్ని అందించుటయా, ఎదుగుటకు సహాయపడే విషయాల్ని బోధించుటయా లేక నశించిన వారియొద్దకు సువార్తను తీసుకొని వెళ్ళుటయా? సంఘము ఆ పరిసర గ్రామంలోగాని పట్టణంలోగాని పని ప్రారంభించే ప్రయత్నాలు కలిగియున్నదా? ఒక క్రైస్తవురాలిగా నీవు యితర స్త్రీలతో కలిసి అవసరాలలో నున్నవారికి సహాయం చేయుటకు, సువార్తతో ప్రజలను దర్శించుటకు, చిన్నపిల్లల తరగతులలో బోధించే కార్యక్రమాలను కలిగియున్నావా? ఈ ప్రశ్నలన్నిటికి నిజాయితీతో కూడిన జవాబు చెప్పుము. అప్పుడు సంఘములో నీవు బయలుదేరి ముందునకు సాగగలవు. అపజయాన్ని పొందినప్పుడు ఆ బాధ్యత యితర క్రైస్తవులదేనని భావించవద్దు. ఈ విషయంలో నీకు నీవే క్షమాపణ చెప్పుకోవాలి. స్థానిక సంఘములో నీవు ఒక భాగమని మరచిపోవద్దు. సంఘము అనగా అందరు కలిసి పనిచేయునట్టిది. ఎవరో ఒకరిద్దరిపై ప్రతివిషయం ఆధారపడి యుండదు.

## వ్యక్తిగత కృషి ఎట్లున్నది?

వ్యక్తిగత క్రైస్తవునిగా నీవు బైబిలు తరగతు లన్నిటికిని హాజరగుచున్నావా లేక ఎల్లప్పుడు ఆలస్యంగా రావడంగాని లేదా

మానివేయడంగాని చేస్తున్నావా? నీ కుటుంబానికి నీ స్నేహితులకు ఎట్టి మాదిరిని నీవు చూపించుచున్నావు? వారు పెద్దవారైనప్పుడు నీవు చేసినట్లు చేస్తే దానికి ఆశ్చర్య పడనక్కరలేదు. నీవు సరిగా లేకపోయినప్పుడు నీ మాదిరిని బట్టి వారు ఆరాధనకు వెళ్ళరు. తరువాత నీవు ఎవరినైనా నీతో కూడ ఆరాధనకు తీసుకొని వెళ్ళుచున్నావా? సంఘ సభ్యులకుగాని, స్నేహితులకుగాని ఒకపూట ఆతిథ్యమిచ్చావా? క్రైస్తవ ఆతిథ్యము—ఇది బోధించుటకు క్రీస్తు కొరకు ప్రజలపై ప్రభావమును చూపించునట్టిది. సంఘము యొక్క ఆరాధనా కార్యక్రమమును నడిపించుటలో నీవు పాల్గొనుచున్నావా? సంఘములో ఏవైనా అవసరమైన కార్యాలు జరిగించవలసినప్పుడు అందు పాల్గొనుచున్నావా? నీవు ప్రభువులో ఎదిగినప్పుడు, గృహంలోను, వ్యాపారములోను, నీ వ్యక్తిగత జీవితంలోను ఎదగగలవు.

ఒక వ్యాపారంగాని, ఒక మోటారు వాహనంగాని, విద్యుదుత్పత్తి కేంద్రంగాని, ప్రభుత్వంగాని అందలి భాగములు మరియు సిబ్బంది వారికప్పగింపబడిన పని నడిపించుట, నిర్వహించుట చేయవలసినప్పుడు అందలి ఒక విడిభాగంగాని చిన్న కార్మికుడుగాని పని చేయకపోతే మొత్తం పని అంతా నిలిచిపోతుంది. ప్రభువు ఆత్మీయ శరీరమైన సంఘమును అపొస్తలుడైన పౌలు శరీరముతో పోల్చి చెప్పాడు (1 కొరింథి 12). శరీరములో అవయవములన్నియు ఒకదానితో నొకటి వ్యతిరేకత లేకుండ కలిసి ఎందుకు పనిచేయాలో ఒకదానికొకటి ఎందుకు వ్యతిరిక్తముగా పనిచేయరాదో లేక పనిచేయుట మానినప్పుడు కలిగే స్థితి ఎట్లుంటుందో అతడు చూపించాడు. క్రీస్తు శరీరంలో అవయవముల పరిస్థితి కూడ అంతేనని అతడు ముగించాడు.

వ్యక్తిగత క్రైస్తవులముగాను మరియు ప్రభువు సంఘముగానున్న మనము ఒక విద్యుదుత్పాదన కేంద్రాన్ని పోలియున్నాము.

మనము లోకమునకు జ్యోతులమును, లోకమునకు ఉప్పైయున్నాము జయించే సామర్థ్యము గలిగిన సైన్యముగా యున్నాము. మనచుట్టు ఉన్న వారిపై శక్తివంతమైన మంచి ప్రభావమును కలిగియున్నాము. సంఘముగా మనమేది తలంచినను ప్రభువు చిత్తమును బట్టి అది చేయగలము.

అపొస్తలుల కార్యములు గ్రంథములో సంఘమును నీవు చూచినప్పుడు అది ఎట్లు ఫలించి వ్యాపించెనో నీ కర్థమగును. సువార్త మానక నశించిన వారికి ప్రకటింపబడెను. ఇది హింసను కలుగ జేసెను, కాని యిది ప్రభువు వాక్యము వ్యాపించుటకు సహాయ పడెను. ఇది అపొస్తలులకు వారి ద్వారా మార్పు పొందిన వారికి ప్రభువు యిచ్చిన ఆజ్ఞయైయున్నది. దీని యంతటికి ఫలిత మేదనగా సువార్త త్వరితముగ లోకమంతటికిని వ్యాపించి భూమి మీదనున్న సర్వసృష్టికిని ప్రకటింపబడెను.

## సింగపూర్‌లో సంఘము

ఈ మధ్య సింగపూర్‌లోనున్న సహోదరుల నుండి ఒక ఉత్తరం అందినది. అక్కడ ఉన్న సంఘము వారు ఆరాధించే భవనాన్ని తిరిగి నిర్మించే వివరాలు అందు వ్రాయబడినవి. అందు బైబిలు తరగతులు జరిపించుకొనుటకు, సువార్తను ఆసక్తితో ప్రకటించుటకు వీలు కలుగు నట్లు ఆ భవనమును విశాలపరచే ప్రయత్నంలో నున్నారు. తరువాత నగరంలోని కొంతమంది, పొరుగు దేశాలలో ఉన్న వారు ఆ సంఘము నుండి సహాయము పొందుచున్నట్లు ఆ ఉత్తరంలో పేర్కొనబడినది. వారు వేరొక స్థానిక సంఘానికి భవన నిర్మాణము నిమిత్తము అప్పుగా యిచ్చే విషయమందు ప్రస్తావించబడి యున్నది. చివరిగా నగరంలోని మరొకచోట బైబిలు తరగతులు ఏర్పాటుచేసి అక్కడ ఒక సంఘాన్ని ప్రారంభించుటకు వారు ఒక గురి కలిగియున్నారు. ఈ సంఘము

గతంలో ఇట్టి పని అనేకసార్లు జరిగించింది. అందుచేత వారు చేసి పనిని వారు కొనసాగించుచు వ్యాప్తి చేయుచున్నారు. అనేక సంవత్సరాలుగా ఈ సంఘము స్థానికంగా ఉన్న సభ్యులతోనే తృప్తి కలిగియున్నదని ఎవరును చెప్పజాలరు. మనం ముందుకు వెళ్లుచున్నామా? వెనుకకు వెళ్ళుచున్నామా? ఎదుగుచున్నామా? చనిపోవుచున్నామా! ప్రకటించుచున్నామా? పోగొట్టుకొనుచున్నామా?

మనం ఎక్కడ ప్రారంభించాలి? మనతోను మనమున్న స్థానిక సంఘముతోను ప్రారంభించాలి. మనం అక్కడే ఉండాలని దీని అర్థం కాదు. మనం ముందునకు కదలాలి! ఎదగాలి! వ్యాపించాలి! క్రీస్తు కొరకు ఆత్మలను సంపాదించుటకు వెళ్ళాలి! సంఘాలు ప్రారంభించబడి ప్రభువుకొరకు ఫలములు ఫలించాలి! నమ్మకంగా ఉండండి. బోధించే వారుగా ఉండండి. మిమ్ములను మీ సమయాన్ని సంతోషంగా యివ్వడానికి సిద్ధపడండి. వ్యక్తిగతముగా మనము చేయవలసినదానికి చేయగలిగిన దానికి మరియు సంఘముగా మనం ప్రభువు కొరకు చేయవలసిన దానికి అంతము అనేది ఉండకూడదు.

మనము సువార్త ప్రకటించే వారమా? లేనియెడల మనమేమి చేయుచున్నను, మనలను మనమే నమ్మకమైన క్రైస్తవులముగాను, సంఘములుగాను ఎంచుకొనిన, ప్రభువు మనలను బట్టి సంతోషించదు. ప్రభువు యెడల మన విశ్వాసము విషయములో, మన పని విషయములో, మన కొలత ఒక విధముగా ఉంటే ఆయన కొలత మరొక విధముగా నున్నది. నీవు నిజముగా క్రైస్తవునిగా జీవించి, ఆనందించి నీ పని నిమిత్తము సంతృప్తి జెందాలంటే ప్రభువునకు సమర్పింపబడాలి. ఆయన కొరకు పనిచేయాలి, ఆయనను సేవించాలి, వాక్యమును బోధించేవాడవై యుండాలి. మరల సామాన్యమైన భాషలో చెప్పాలంటే సువార్త ప్రకటించే వాడవై యుండాలి.

—జె. సి. ఛోట్.

# దేవత్వములో ఒక్కరా లేక ముగ్గురా ?

## (The Godhead - One or Three ?)

— వి. ఇ. హోవర్డు.

దేవత్వము నందు ఒకే వ్యక్తి కంటె ఎక్కువ మంది ఉన్నారా? తండ్రియైన దేవుడు, కుమారుడైన క్రీస్తు, పరిశుద్ధాత్మ యను ముగ్గురు వ్యక్తులు లేరా? లేక దేవత్వము (Godhead) నందు ఒకే వ్యక్తి యుండెనా ?

దేవత్వమందు ముగ్గురు వ్యక్తులు లేరని ఒకే ఒక్కరున్నారని కొందరు మత నాయకుల అభిప్రాయము. ఈ బోధ క్రీస్తు దేవుని కుమారుడని, దేవుడు తన కుమారునికి తండ్రి యను విషయాన్ని వ్యతిరేకించుచున్నది. కొన్ని మతశాఖలకు ఈ సిద్ధాంతము ప్రాముఖ్యమైన బోధగా మారినది.

దేవుడు తండ్రియని, క్రీస్తు కుమారుడని మరియు పరిశుద్ధాత్మ యని అధికారంతో చెప్పబడిన ఈ బైబిలు బోధను కొందరు మత నాయకులు సత్యము కాదని చెప్పుచున్నారు.

## దేవుడు తండ్రి, క్రీస్తు కుమారుడు

యోహాను 3 : 16 లో ఈ విధంగా బయలుపరచబడినది: "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను". అందరికి బాగుగా తెలిసిన ఈ వాక్య భాగంలో యిద్దరు వ్యక్తులను గూర్చి దేవుడు పంపిన వాడు, కుమారుడు పంపబడినవాడు అని చెప్పబడలేదా? దేవుని కుమారుని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను అని చెప్పబడినది.

దేవుడు క్రీస్తు ఒకే వ్యక్తియైతే క్రీస్తు తండ్రి క్రీస్తేనా? ఆయన కుమారుడని ఆయనను గూర్చి చెప్పబడెనా? యోహా 17 : 1-5 చదవండి.

ప్రభువు గొప్ప ఆజ్ఞ (Great Commission) ను యిచ్చినప్పుడు దేవత్వమును సంపూర్ణముగ పరిగణనలోనికి తీసుకొనెను. "తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు" (మత్త 28 : 19).

యోహాను తన పత్రికలో దేవత్వములోని ముగ్గురు వ్యక్తులను గూర్చి యిట్లు చెప్పెను: "సాక్ష్య మిచ్చువారు ముగ్గురు అనగా ఆత్మయు, నీళ్ళును, రక్తమును. ఈ ముగ్గురు ఏకీభవించి యున్నారు" (1 యోహా 5 : 7). ప్రభువు లోకమును విడిచి తండ్రి యొద్దకు తిరిగి వెళ్ళుచున్న సందర్భములో దేవత్వమునందున్న ముగ్గురు వ్యక్తులను గూర్చి మాటలాడెను. "తండ్రి యొద్దనుండి మీ యొద్దకు నేను పంపబోవు ఆదరణకర్త, అనగా తండ్రి యొద్దనుండి బయలుదేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును" (యోహా 15 : 26).

దేవుని కుమారుడైన యేసుక్రీస్తు భూమి మీద నున్నప్పుడు ఆత్మ మరియు తండ్రి పరలోకములో ఉండిరి. ప్రభువు పరలోకమునందలి తండ్రియొద్దకు తిరిగి వెళ్ళిన తరువాత అపొస్తలులకు పరిశుద్ధాత్మను పంపుదునని వాగ్దానము చేసెను. క్రీస్తు చెప్పిన మాటలో ముగ్గురు వ్యక్తులున్నట్లు గుర్తించుటలో సందేహమేమీ లేదు.

యేసు దేవుని కుమారుడని నమ్మునట్లు, క్రీస్తు సూచక క్రియలను మహత్కార్యములను చేసెను. "మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యుల యెదుట చేసెను. అవి ఈ గ్రంథమందు వ్రాయబడి యుండలేదుగాని యేసు దేవుని కుమారు

నైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును ......" (యోహా 20:30-31) దేవుడు తండ్రి, క్రీస్తు ఆయన కుమారుడు అనునది సందేహించలేని సంగతి. దేవత్వములోని ఈ ఇద్దరు వ్యక్తులను కాదనుట యేసుక్రీస్తు దేవుని కుమారుడు కాదనుటయే. దేవుని కుమారుడైన క్రీస్తును కాద నుట బైబిలునందు వ్రాయబడిన సూచక క్రియలను మహాత్కార్య ములను కాదనుటయే.

## తండ్రి యొక్క కుమారుడు

దేవుడు క్రీస్తు మరియు పరిశుద్ధాత్మ జగత్తు పునాది వేయబడక ముందు కలిసి ఒకేచోట యుండిరి. "ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను" (యోహా 1 : 1-2). ఈ వచన భాగము క్రీస్తు దేవుడై యుండెను అని చెప్పుచున్నది కాని వారు కలిసియున్నారనుటకిది నిదర్శనము. "వాక్యము దేవుని యొద్ద నుండెను" అనగా క్రీస్తుదేవుని యొద్ద నుండెను. ఇది బహు వచనము. ఇక్కడ ఇద్దరు వ్యక్తులున్నారు. తండ్రియైన దేవుడు, కుమారుడైన క్రీస్తు ఒక్కరేయైయుండిన యెడల "క్రీస్తు దేవునియొద్ద నుండెను" అని బోధించుచున్న బైబిలు అసత్యము!

## దేవుడు మరియు దేవత్వము

దేవత్వమునందు ముగ్గురు వేర్వేరు వ్యక్తులున్నారు. తండ్రియైన దేవుడు (యోహా 17 : 1, 3, 5) కుమారుడైన దేవుడు (యోహా 1 : 1) పరిశుద్ధ సేవకుడైన యేసు అని కూడ పిలువబడెను (అపొ. కా. 4 : 30) పరిశుద్ధాత్మయైన దేవుడు (అపొ. కా. 5 : 3,4). 'పరిశుద్ధ' అను విశేషణము దేవత్వములోని ముగ్గురు వ్యక్తులకు బైబిలు గ్రంథమందు ఆయాచోట్ల పెట్టబడెను. క్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా అనుగ్రహింపబడెను. ఆత్మ పరిశుద్ధుడు, యెహోవా దేవుడు

దేవుడు క్రీస్తు ఒకే వ్యక్తియైతే క్రీస్తు తండ్రి క్రైస్తవా? ఆయన కుమారుడని ఆయనను గూర్చి చెప్పబడెనా? యోహా 17 : 1-5 చదవండి.

ప్రభువు గొప్ప ఆజ్ఞ (Great Commission) ను యిచ్చినప్పుడు దేవత్వమును సంపూర్ణముగ పరిగణనలోనికి తీసుకొనెను. "తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు" (మత్త 28 : 19).

యోహాను తన పత్రికలో దేవత్వములోని ముగ్గురు వ్యక్తులను గూర్చి యిట్లు చెప్పెను: "సాక్ష్య మిచ్చువారు ముగ్గురు అనగా ఆత్మయు, నీళ్ళును, రక్తమును. ఈ ముగ్గురు ఏకీభవించి యున్నారు" (1 యోహా 5 : 7). ప్రభువు లోకమును విడిచి తండ్రి యొద్దకు తిరిగి వెళ్ళుచున్న సందర్భములో దేవత్వమునందున్న ముగ్గురు వ్యక్తులను గూర్చి మాటలాడెను. "తండ్రి యొద్దనుండి మీ యొద్దకు నేను పంపు ఆదరణకర్త, అనగా తండ్రి యొద్దనుండి బయలుదేరు సత్య స్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్య మిచ్చును" (యోహా 15 : 26).

దేవుని కుమారుడైన యేసుక్రీస్తు భూమి మీద నున్నప్పుడు ఆత్మ మరియు తండ్రి పరలోకములో ఉండిరి. ప్రభువు పరలోకము నందలి తండ్రియొద్దకు తిరిగి వెళ్ళిన తరువాత అపొస్తలులకు పరిశుద్ధాత్మను పంపుదునని వాగ్దానము చేసెను. క్రీస్తు చెప్పిన మాటలో ముగ్గురు వ్యక్తులున్నట్లు గుర్తించుటలో సందేహమేమీ లేదు.

యేసు దేవుని కుమారుడని నమ్మునట్లు, క్రీస్తు సూచక క్రియలను మహాత్కార్యములను చేసెను. "మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యుల యెదుట చేసెను. అవి ఈ గ్రంథమందు వ్రాయబడి యుండలేదుగాని యేసు దేవుని కుమారు

డైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును ......" (యోహా 20:30-31) దేవుడు తండ్రి, క్రీస్తు ఆయన కుమారుడు అనునది సందేహించలేని సంగతి. దేవత్వములోని ఈ ఇద్దరు వ్యక్తులను కాదనుట యేసుక్రీస్తు దేవుని కుమారుడు కాదనుటయే. దేవుని కుమారుడైన క్రీస్తును కాద నుట బైబిలునందు వ్రాయబడిన సూచక క్రియలను మహాత్కార్య ములను కాదనుటయే.

## తండ్రి యొక్క కుమారుడు

దేవుడు క్రీస్తు మరియు పరిశుద్ధాత్మ జగత్తు పునాది వేయబడక ముందు కలిసి ఒకేచోట యుండిరి. "ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను" (యోహా 1 : 1-2). ఈ వచన భాగము క్రీస్తు దేవుడై యుండెను అని చెప్పుచున్నది కాని వారు కలిసియున్నారనుటకిది నిదర్శనము. "వాక్యము దేవుని యొద్ద నుండెను" అనగా క్రీస్తుదేవుని యొద్ద నుండెను. ఇది బహు వచనము. ఇక్కడ ఇద్దరు వ్యక్తులున్నారు. తండ్రియైన దేవుడు, కుమారుడైన క్రీస్తు ఒక్కరేయైయుండిన యెడల "క్రీస్తు దేవునియొద్ద నుండెను" అని బోధించుచున్న బైబిలు అసత్యము!

## దేవుడు మరియు దేవత్వము

దేవత్వమునందు ముగ్గురు వేర్వేరు వ్యక్తులున్నారు. తండ్రియైన దేవుడు (యోహా 17 : 1, 3, 5) కుమారుడైన దేవుడు (యోహా 1 : 1) పరిశుద్ధ సేవకుడైన యేసు అని కూడ పిలువబడెను (అపో. కా. 4 : 30) పరిశుద్ధాత్మయైన దేవుడు (అపో. కా. 5 : 3,4). 'పరిశుద్ధ' అను విశేషణము దేవత్వములోని ముగ్గురు వ్యక్తులకు బైబిలు గ్రంథమందు అయాచోట్ల పెట్టబడెను. క్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా అనుగ్రహింపబడెను. ఆత్మ పరిశుద్ధుడు, యెహోవా దేవుడు

పరిశుద్ధ ఆత్మయైయున్నాడు కాని పరిశుద్ధాత్మ ఆయన ఒకే వ్యక్తి కాడు.

యేసు దేవుడని పిలువబడెను. అంత మాత్రాన యేసు తండ్రియైన దేవుడని అర్థముకాదు. ఆయన తండ్రి కాలేదు ఎందుకనగా ఆయన కుమారుడు. "దేవుడు" అను హెబ్రీ మూలపదము బహువచనములో వ్రాయబడినది. "దేవుడు" అను పదము దేవత్వమును సూచించుచు పరిశుద్ధత దానియందు మిళితమై యున్నది. ఈ సందర్భమును బట్టి తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, పరిశుద్ధాత్మయైన దేవుడు అని వ్యవహరింప వచ్చును.

## 'మనము చేయుదము' అని దేవుడు చెప్పెను.

ఆదికాండము 1 : 26లో ఈ మాట దేవుడు ఎవరితో చెప్పెను? "నరులను చేయుదము ?" ఎవరితో ఈ మాట దేవుడు చెప్పెను ? ఆయనతో ఆయనే చెప్పుకొనెనా ? ఈ విషయం చెప్పుటకు అక్కడ ఎవరూ లేరా ? నరులను చేయుదమని నరులతో చెప్పుటకు అక్కడ మానవులు లేరు ! దేవత్వము నందు ఒకే వ్యక్తియున్నాడని చెప్పే సిద్ధాంతము నిజమైతే "మన పోలిక చొప్పున నరులను చేయుదము" అని ఎవరితో ఆయన చెప్పెను ?

కొన్ని సంవత్సరాల క్రితం హైన్స్‌విల్లె, లూసియానాలో ఒక బహిరంగ తర్కము (Public Debate) లో ఒక పెద్దమనిషితో ఈ అంశముపై నేను పాల్గొనడం జరిగింది. ఆయన దేవత్వము నందు ఒకే ఒక వ్యక్తి యున్నాడని చెప్పాడు. నేను ఆ విషయాన్ని వ్యతిరేకిస్తున్నాను. 'వాగ్వివాదం' ఆరంభంలోనే నా ప్రత్యర్థిని ఇలా అడిగాను: "సరిగారూ! ఆది. కాం. 1 : 26లో చెప్పబడినట్లు "నరులను చేయుదము" అని దేవుడు ఎవరితో చెప్పాడో చెప్పగలరా ?" ఆ ప్రశ్నకు జవాబు ఏమి వస్తుందోనని ఎదురు చూసే సమయంలో

ఆయన ఇలా చెప్పాడు: "ఈ విషయం చెప్పగలను, జంతువులను సృజించిన తరువాత దేవుడు ఈ మాట చెప్పాడు". నా ప్రత్యర్థి ఆ విధంగా చెప్పినపుడు 2000 మంది జనసమూహము ఆనాడు ఎలా ప్రతిస్పందించారో ఊహించగలరా? "పందులు, మేకలు, గాడిదలు రండి మన స్వరూపమందు నరులను చేయుదము!" ఇదా? ఎంత హాస్యాస్పదము!

ఆది. కాం. 1 : 26లో "నరులను చేయుదము" అని దేవుడు చెప్పినపుడు ఒకరి కంటె ఎక్కువ మంది అక్కడున్నారని సులభంగా అర్థం చేసికొనగలము. దేవత్వమునందు ఒకరి కంటె ఎక్కువ మంది లేనియెడల "మన పోలిక చొప్పున నరులను చేయుదము" అని దేవుడు ఎవరితో చెప్పెను?

అవును, అక్కడ ఒకరి కంటె ఎక్కువమంది ఉన్నారు. తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, పరిశుద్ధాత్మయైన దేవుడు ఉండెను. మూడు వేర్వేరు వ్యక్తిత్వములు, తండ్రియైన దేవుడు, కుమారుడైన క్రీస్తు మరియు పరిశుద్ధాత్మ ఆదినుండి కలిసి ఉన్నారు. ఆది. కాం. 3 : 22 లో ప్రభువు చెప్పెను: "ఆదాము మనలో ఒకని వంటి వాడాయెను". మరల ఆది కాం. 11 : 7లో "మనము దిగి పోయి..." అని దేవుడు పలికెను. "అప్పుడు నేను ఎవని పంపెదను. మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని" అని యెష 6 : 8 లో ప్రవక్త చెప్పెను. "మనము" అనుపదము బహు వచనము "మనము చేయుదము" అని దేవుడు చెప్పెను.

పరలోక మందలి తండ్రి యేసు తన కుమారుడని యొర్దాను నదిలో యోహాను చేత ఆయన బాప్తిస్మము పొందినపుడు ఒప్పుకొనెను. "యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్ళలోనుండి ఒడ్డునకు వచ్చెను. ఇదిగో ఆకాశము తెరవబడెను. దేవుని ఆత్మ పావురము వలె దిగి తనమీదికి వచ్చుట చూచెను మరియు ఈయనే నా ప్రియ

కుమారుడు ఈయన యందు నే నానందించుచున్నానని యొక శబ్దము ఆకాశమునుండి వచ్చెను" (మత్త 3 : 16-17).

ఈనాటి ఆధునిక బోధకులు బహిరంగముగా ఆయన మాటను కాదని చెప్పుచు ఆనాడు పలికింది సాతాను స్వర మని అన్నట్లు చెప్పుచున్నారు. కాదు వారిట్లు చెప్పవచ్చును: "క్రీస్తు నీ కుమారుడు కాదు. ఆయన భూమిమీదనున్నాడు. కుమారుడు లేడు! తండ్రి లేడు! ఒకేఒక్క వ్యక్తి ఉన్నాడు!" ఇట్టి బోధ భ్రష్టత్వా నికి సంబంధించినదే గాని మరొకటికాదు.

ఈ సందర్భములో ఇద్దరు వేర్వేరు వ్యక్తులున్నారు. కుమారు డైన క్రీస్తు భూమిమీద నున్నప్పుడు తండ్రి స్వరము పరలోకము నుండి వచ్చెను. క్రీస్తు భూమిమీద నున్నప్పుడు ఆయనే ఆ మాటలు పలికి పరలోకమునుండి అవి వినిపించునట్లు మోసపూరితముగ ఒక కళను (Ventriloquism) ప్రదర్శించే లోకమంతయు ఆయనకు పర లోకమందు ఒక తండ్రి ఉన్నాడని, భూమిమీద ఆయన కుమారుడని నమ్మునట్లు ఆయన ప్రయత్నించుచున్నాడా? దేవత్వములో ముగ్గురు వ్యక్తులు లేరనే వీరి అబద్ధబోధకు అర్థమేమి?

మత్తయి సువార్త 17వ అధ్యాయము 5వ వచనమందు కొండ మీద ఆయన రూపాంతరముపొందిన సమయములో పరలోకమునుండి ఒక స్వరము మరొకసారి ప్రకటించెను: "ఇదిగో ఈయన నాప్రియ కుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నాను. ఈయన మాట వినుడి". యేసు నాకొక తండ్రి ఉన్నాడనియు మరియు తండ్రి నాకొక కుమారుడున్నాడనియు చెప్పెను.

## కుమారుడు తండ్రితో మాట్లాడుచున్నాడు

యేసు దుఃఖముతోను చింతాక్రాంతుడైన సమయంలో ఆయ నకు ఆదరణ అవసరమైన సమయంలో ఆయన తండ్రితో మాటలాడెను.

"సాగిలపడి నా తండ్రీ సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగి పోనిమ్ము, అయినను నా యిష్టప్రకారము కాదు నీ చిత్తప్రకారమే కానిమ్మని ప్రార్థించెను." "మరల రెండవమారు వెళ్ళి నా తండ్రీ నేను దీనిని త్రాగితేనేగాని యిది నాయొద్దనుండి తొలగిపోవుట సాధ్యము కానియెడల నీ చిత్తమే సిద్ధించుగాక" అని ప్రార్థించెను.

"నాకొక తండ్రి ఉన్నాడు. ఆయన నాతండ్రి" అని యేసు చెప్పెను. "నా తండ్రీ" అని ఆయనను పిలిచెను.

సిలువ నీడలోనున్న క్రీస్తు తనకు పరలోకమందు తండ్రి ఉన్నాడని లోకమును మోసగించ ప్రయత్నించాడని ఎవరు నమ్మగలరు? ప్రధాన యాజకుడు ఆయనను ప్రశ్నించిన విధము, "నీవు దేవుని కుమారుడవైన క్రీస్తువైతే ఆ మాట మాతో చెప్పమని జీవముగల దేవునితోడని నీకు ఆనబెట్టుచున్నానననెను. అందుకు యేసు నీవన్నట్టే "అవునని" నేను దేవుని కుమారుడనని" ఆయన జవాబిచ్చెను.

కలువరి సిలువలో క్రీస్తు, మన విమోచకుడు పరలోకానికీ భూమికీ మధ్య వ్రేలాడదీయబడెను. ఆయన తలపై ముళ్ళకిరీటము పెట్టబడెను. ఆయన శరీరము రక్తసిక్తమయ్యెను. ఆయన పెదవులు ఎండిపోయెను. ఆయన కాళ్ళలోను చేతులలోను మేకులు కొట్టబడి భయంకరమైన బాధలో ఆయన ఉండెను. ఇది యుగయుగాలలోకెల్ల విషాద సంఘటన. ఆయన తండ్రిని పిలుచుచున్నాడు, "నా దేవా నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివి" (మత్త 27 : 46). తన శత్రువుల నిమిత్తమై తండ్రిని వేడుకొనెను. "తండ్రీ! వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను."

దేవత్వమందు ఒకే వ్యక్తి యున్నాడని చెప్పేవారు. క్రీస్తు సిలువపై నున్నపుడు పరలోకంలో ఆయన ప్రార్థించడానికి తండ్రి లేడని, యేసు తనతోనే తాను మాట్లాడుకొనెనని వారి భావము.

చేత ఆయన జనసమూహమును మోసపరచుటకు, వారు ఈయనకు పరలోకంలో తండ్రి ఉన్నాడని తలంచునట్లు ఈ విధముగా మాట్లాడెనా ?

క్రీస్తుకు తండ్రియున్న యెడల, దేవునికి కుమారుడుండెను. కుమారుడైన క్రీస్తు భూమిమీద నున్నప్పుడు తండ్రి పరలోకములో నుండెను. ఒకే సమయంలో రెండు వేర్వేరు వ్యక్తులు రెండు వేర్వేరు చోట్ల ఉండిరి. [సశేషము

---

పదిఆజ్ఞలు :-

## సబ్బాతు దినము
## ( The Sabbath Day )

దేవుడు ఇశ్రాయేలీయుల కిచ్చిన పది ఆజ్ఞలలో మొదటిది దేవుని నారాధించాలని చెప్పుచున్నది. రెండవది విగ్రహారాధనను ఖండించుచున్నది. మూడవది దేవుని నామమును గూర్చి భయభక్తులు కలిగి యుండాలని చెప్పుచున్నది. నాలుగవ ఆజ్ఞ ఒక ప్రత్యేక దినాన్ని గూర్చి చెప్పుచున్నది. నిర్గమ 20:8-11లో ఇట్లుచెప్పబడినది:

“విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము. ఆరు దినములు నీవు కష్టపడి నీ పని అంతయు చేయవలెను. ఏడవ దినము నీ దేవుడైన యెహోవాకు విశ్రాంతి దినము. దానిలో నీవైనను నీ కుమారుడైనను నీ కుమార్తెయైనను నీ దాసుడైనను నీ దాసియైనను నీ పశువైనను నీ యిండ్లలోనున్న పరదేశియైనను ఏ పనియు చేయకూడదు. ఆరు దినములలో యెహోవా ఆకాశమును భూమియు సముద్రమును వాటిలోని సమస్తమును సృజించి యేడవ దినమున విశ్రమించెను; అందుచేత యెహోవా విశ్రాంతి దినమును ఆశీర్వదించి దాని పరిశుద్ధపరచెను”.

సబ్బాతు అనగా విశ్రాంతి అని అర్థము. నిర్గమ 16:23లో బైబిలులో మొట్టమొదటిగా 'విశ్రాంతి దినము'ను గూర్చి చెప్పబడినది. ఇశ్రాయేలీయులు సీనాయికి రాకముందు వారు విశ్రాంతి దినమును ఆచరించలేదని నెహెమ్యా 9:13, 14 వలన తెలిసికొనగలము.

విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుమని దేవుడు ఇశ్రాయేలీయుల నాజ్ఞాపించాడు. దానినెట్లు ఆచరించాలి? యూదులు ఆరు దినములు కష్టపడి పనిచేయాలి. ఏడవ దినమున విశ్రాంతి తీసుకోవాలి. ఎందువలన? "దేవుడు తాను చేసిన పని యంతటినుండి యేడవ దినమున విశ్రమించెను. కాబట్టి దేవుడు ఆ యేడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధ పరచెను" (ఆది 2:3).

## సబ్బాతు ఎందుకు ?

సబ్బాతు దినము నాచరించాలని దేవుడు ఇశ్రాయేలీయులకు ఎందుకు ఆజ్ఞాపించాడు? మనం ముందు చెప్పుకొనిన రీతిగా వారికి, వారి పశువులకు అది విశ్రాంతి దినము (నిర్గ 20 : 10; ద్వితీ 5:14). తరువాత సబ్బాతు ఒక జ్ఞాపకార్థ దినము. దేవుడు సమస్తాన్ని సృజించాడని వారు జ్ఞాపకముంచుకోవాలి. తరువాత వారికిట్లు చెప్పబడినది: "నీవు ఐగుప్తు దేశమందు దాసుడవై యున్నప్పుడు నీ దేవుడైన యెహోవా బాహుబలము చేతను చాచిన చేతి చేతను నిన్ను అక్కడనుండి రప్పించెనని జ్ఞాపకము చేసికొనుము. అందుచేతను విశ్రాంతి దినము ఆచరింపవలెనని నీ దేవుడైన యెహోవా నీకు ఆజ్ఞాపించెనని" ద్వితీ 5 : 15లో మోషే ఇశ్రాయేలీయులకు చెప్పాడు. తరువాత, విశ్రాంతి దినము ఒక సంఘటనకు గురుతుగా ఇయ్యబడినది. నిర్గమ 31 : 16, 17లో, "ఇశ్రాయేలీయులు తమ తరతరములకు విశ్రాంతి దినాచారమును అనుసరించి ఆ దినము నాచరింపవలెను; అది నిత్య నిబంధన, నాకును ఇశ్రాయేలీయులకును అది ఎల్లప్పుడును గురుతైయుండును" అని దేవుడైన యెహోవా

చెప్పాడు. తరువాత ఇశ్రాయేలీయులు దేవుని నారాధించుటకు విశ్రాంతి దినము ప్రత్యేకించబడిన దినము. "నేను నియమించిన విశ్రాంతి దినములను మీరు ఆచరింపవలెను, నా పరిశుద్ధ మందిరమును సన్మానింపవలెను, నేను యెహోవాను" అని లేవీ 26 : 2లో ఆయన వారికి తెలియ జెప్పాడు.

సబ్బాతును గూర్చిన ఆజ్ఞ క్రొత్త నిబంధనలో ఏ విధంగాను కన్పించుటలేదు. అయితే యేసుప్రభువు యూదునిగా జన్మించి జీవించాడు గనుక ఆయన సబ్బాతు నాచరించాడు (గలతీ 4 : 4). సబ్బాతును గూర్చి యూదులకున్న దోషరహితమైన భావాలను ఆయన వారికి ఎత్తి చూపించాడు. "విశ్రాంతి దినము మనుష్యుల కొరకే నియమింపబడెనుగాని మనుష్యులు విశ్రాంతి దినము కొరకు నియమింపబడలేదు. అందువలన మనుష్య కుమారుడు విశ్రాంతి దినమునకు ప్రభువై యున్నాడని" ఆయన పరిసయ్యులకు బోధించాడు (మార్కు 2 : 27, 28).

అపొస్తలులు విశ్రాంతి దినమున యూదుల సమాజ మందిరములో యుండుట అప్పుడప్పుడు మనకు కన్పిస్తాది. వారు క్రీస్తును గూర్చిన సువార్తను బోధించడానికే అక్కడకు వెళ్ళేవారు గాని సబ్బాతు నాచరించడానికి కాదు.

## సబ్బాతు ఎత్తి వేయబడెను

సబ్బాతు దినాచారము ఎత్తివేయబడినదని క్రొత్తనిబంధన బోధించుచున్నది. "ఆయనే మమ్మును క్రొత్తనిబంధనకు, అనగా అక్షరమునకు కాదుగాని ఆత్మకు పరిచారకులమవుటకు మాకు సామర్థ్యము కలిగించి యున్నాడు; అక్షరము చంపునుగాని ఆత్మ జీవింపచేయునని" అపొ. పౌలు 2 కొరింథి 3:6లో చెప్పాడు. మరల గలతీ 5 : 4లో, "మీలో ధర్మశాస్త్రమువలన నీతిమంతులని తీర్చబడు వారెవరో, వారు క్రీస్తులోనుండి బొత్తిగా వేరుచేయబడి యున్నారు;

కృపలోనుండి తొలగిపోయియున్నారని" అతడు చెప్పాడు. కొలస్స
2:14లో పౌలు మరల ఇట్లు చెప్పాడు: "దేవుడు వ్రాత రూపకమైన
ఆజ్ఞలవలన మనమీద ఋణముగాను, మనకు విరోధముగాను నుండిన
పత్రమును మేకులతో సిలువకు కొట్టి దానిమీది చేవ్రాతను తుడిచి
వేసి మనకు అడ్డములేకుండ దానిని ఎత్తివేసి మన అపరాధముల
నన్నిటిని క్షమించి ఆయనతో కూడ మిమ్మును జీవింప చేసెను".
"కాబట్టి అన్న పానముల విషయములోనై నను, పండుగ అమావాస్య
విశ్రాంతి దినము అను వాటి విషయములో నై నను మీకు తీర్పుతీర్చ
ఎవనికిని అవకాశ మియ్యకుడి. ఇవి రాబోవు వాటి ఛాయయే గాని
నిజస్వరూపము క్రీస్తులో ఉన్నది" యని 16, 17 వచనాల్లో అతడు
చెప్పాడు. ఈ వచనములు, క్రొత్తనిబంధనలో మరికొన్ని వచనములు
కూడ పాతనిబంధన ఎత్తివేయబడి క్రొత్తనిబంధన ఇయ్యబడునని
దేవుడు పురాతన ప్రవక్తలద్వారా ప్రవచించిన సంగతులు నెరవేరి
నట్లు బోధించుచున్నవి.

యిర్మియా 31:31-33లో ఇట్లు ప్రవచింపబడినది: "ఇదిగో
నేను ఇశ్రాయేలు వారితోను యూదా వారితోను క్రొత్తనిబంధన
చేయు దినములు వచ్చుచున్నవి; ఇదే యెహోవావాక్కు. అది
ఐగుప్తులోనుండి వారిని రప్పించుటకై నేను వారిని చెయ్యి పట్టుకొనిన
దినమున వారి పితరులతో నేను చేసిన నిబంధనవంటిది కాదు... ఈ
దినములైన తరువాత నేను చేయబోవు నిబంధన యిదే; వారి మన
స్సులో నా ధర్మవిధి ఉంచెదను, వారి హృదయముమీద దాని
వ్రాసెదను. యెహోవా వాక్కు యిదే."

క్రీ॥శ॥ 321 సం॥లో కాన్‌స్టాంటిన్ చక్రవర్తి సబ్బాతు దిన
మును కొట్టివేసాడని కొందరు చెబుతారు. అయితే అది సత్యము కాదు.
దేవుడే, క్రీస్తు పునరుత్థానుడైన తరువాత మొదటి పెంతెకొస్తునాడు
సబ్బాతును ఎత్తివేసి దేవుని ఆరాధించుటకు వారములో మొదటి

దినమును నెలకొల్పాడు. ఆయన పాతనిబంధనను మేకులతో సిలువకు కొట్టివేసాడు.

## సబ్బాతుకంటె శ్రేష్ఠమైనది

సబ్బాతు దినముకంటె వారములో మొదటి దినము శ్రేష్ఠమైనది. ఆ దినమున క్రీస్తు మృతులలోనుండి లేచాడు (మార్కు 16:1-9). క్రీస్తు పునరుత్థానుడైన తరువాత ఆదివారమున కనీసం 5 మార్లు తన శిష్యుల కగుపడ్డాడు. ఆదివారమున ప్రభురాత్రి భోజనము నాచరించి క్రీస్తు మరణ పునరుత్థానములు ఇప్పుడు మనము జ్ఞాపకముంచుకోవాలి. యిది సబ్బాతుకంటె శ్రేష్ఠమైన జ్ఞాపక చిహ్నము. ఆదిమ క్రైస్తవులు సబ్బాతునాడు తమ దశమ భాగముల నియ్యాలని గాక, వారు వర్ధిల్లినకొలది తాము హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఆదివారమున కానుకల నియ్యాలని చెప్పబడింది (1 కొరి 16:1-2).

క్రీస్తు సంఘము సబ్బాతునాడు గాక పెంతెకొస్తునాడు, అంటే వారములో మొదటి దినమున ఆరంభించబడినది. పెంతెకొస్తు పస్కా తరువాత 50 దినములకు వచ్చేది. అది ఎల్లప్పుడు ఆదివారముననే వచ్చేది. ఆదివారమునాడే మొదటి సువార్త ప్రసంగము చేయబడినది. ఆ దినమందే మూడువేల మంది క్రీస్తులోనికి బాప్తిస్మము పొందారు (అపో. కా. 2:1-47). ఆదివారము ప్రభువుదినమని కూడ పిలువబడేది (ప్రక 1:10). అది యేసుకుచెందే దినము. అది క్రైస్తవులు దేవుని ఆరాధించుటకు దేవునిచే ఏర్పాటు చేయబడిన దినము. ఆదివారము క్రైస్తవుల సబ్బాతుదినము కాదు. సబ్బాతు యూదుల కియ్యబడింది. ఆదివారము క్రైస్తవుల కియ్యబడింది. పది యాజ్ఞలలో సబ్బాతును గూర్చిన ఆజ్ఞమాత్రం క్రొత్త నిబంధనలోనికి తేబడలేదు. మనందరము శ్రేష్ఠమైన నిబంధనక్రింద యున్నాము గనుక దేవుని ఆయన ఏర్పాటుచేసిన దినమందు ఆరాధించెదము గాక!

---

—జాషువా గూటం)

# రాహాబు

హెబ్రీ 11వ అధ్యాయములో పాతనిబంధనలోని ఎందరో విశ్వాస వీరులను గూర్చి వ్రాయబడింది. వీరిలో ఇద్దరు స్త్రీలను గూర్చి మాత్రమే వ్రాయబడింది. వారిలో ఒకరు శారా, మరి యొకరు యెరికో పట్టణములోని వేశ్యయైన రాహాబు అనువారు. ఇశ్రాయేలీయులు ఐగుప్తు దాసత్వమునుండి విడిపింపబడిన తరువాత 40 సం॥ల వరకు అరణ్యములో ప్రయాణము చేయుచుండిరి. మోషే తరువాత యెహోషువ వారికి నాయకుడై యుండెను. యెరికో పట్టణ మును వేగుచూచుట కొరకు యెహోషువ ఇద్దరు వేగులవారిని పంపగా వారు రాహాబను వేశ్య యింట బసచేసిరి. యెహోవా దేవుని యెడల రాహాబుకు గల విశ్వాసమును బట్టి ఆమె ఈ వేగుల వారిని తన యింట చేర్చుకొని వారికి ఆశ్రయ మిచ్చెను. యెహోషువ 2:11 లో వ్రాయబడినట్లు ఆమె "మీ దేవుడైన యెహోవా పైన ఆకాశ మందును క్రింద భూమియందును దేవుడే" అని ఒప్పుకొంటున్నది. ఈ విషయమును గూర్చి యెహోషువ 2 : 3-11లో మనము స్పష్టముగా తెలిసికొనగలము.

## వినుట వలన విశ్వాసము

ఇశ్రాయేలీయుల కొరకు ఎర్ర సముద్రపు నీరును ఏలాగు యెహోవా ఇంకిపోజేసెనో మున్నగు విషయములను గూర్చి రాహాబు వినినపుడు ఆమెకు ఇశ్రాయేలీయుల దేవుని యెడల విశ్వాసము కలి గింది. ఔను వినుటవలన విశ్వాసము కలుగును. రాహాబు దేవుని ఆశ్చర్య కార్యములను గూర్చి వినినది. వినిన దానిని నమ్మింది. తాను నమ్మిన ప్రకారము క్రియ జరిగించింది. యాకోబు 2 : 25 "రాహాబను వేశ్య కూడ దూతలను చేర్చుకొని వేరొక మార్గమున వారిని వెలుపలకు పంపివేసినపుడు క్రియల మూలముగా నీతిమంతు

రాలని యెంచబడెను గదా". దయ్యములును విని వణకుచున్నవి అని యాకోబు వ్రాస్తున్నాడు. కాని అవి క్రియ జరిగింపవు. కనుక క్రియలులేని విశ్వాసము నిష్ఫలమైనదని మనము గ్రహించగలము.

ఈ ఇద్దరు వేగులవారు రాహాబుకు రెండు షరతులు పెట్టారు. యెహోషువ 2 : 18.

1. నీవు మమ్మును దించిన ఈ కిటికీకి ఎర్రని దారమును కట్టి
2. నీ తండ్రిని, నీ తల్లిని, నీ అన్నదమ్ములను, నీ తండ్రి యింటివారి నందరిని నీ యింట చేర్చుకొనుము.

ఈ విధంగ నియమింపబడిన షరతులకు విధేయులు కానిచో రాహాబు యింటి వారందరు యెరికో పట్టణస్థులవలె నశించి యుండెడి వారు.

యెహోషువ 6 : 20; యాజకులు బూరలు ఊదగా ప్రజలు కేకలు వేసిరి. ఆ బూరల ధ్వని వినినప్పుడు ప్రజలు ఆర్భాటముగా కేకలు వేయుగా ప్రాకారము కూలెను. ప్రజలందరు తమ యెదుటికి చక్కగా పట్టణ ప్రాకారము ఎక్కి పట్టణమును పట్టుకొనిరి. రాహాబు యిల్లు పట్టణ ప్రాకారము మీద యుండెను. ఆమె అచ్చట నివసించు చుండెను. రాహాబును ఆమె యింటి వారందరును మాత్రమే ఈ నాశనము నుండి రక్షించబడిరి.

## మార్పు అవసరం

రాహాబు ఒక అన్యురాలు, పాపి. ఆమె నిషేధించబడిన స్త్రీ. అయితే ఆమె దేవుని గూర్చిన మాటలు విని, వాటిని నమ్మి, నమ్మిన ప్రకారము క్రియలు జరిగించి నందువల్ల నోవహును జలప్రళయము నుండియు, లోతును సొదొమ, గొమొర్రాల నాశనము నుండియు రక్షించిన రీతిని, రాహాబును కూడ యెరికో నాశనమునుండి దేవుడు రక్షించెను. యెహెజ్కేలు 33:11లో దుర్మార్గుడు మరణము నొందుట

వలన నాకు సంతోషములేదు; దుర్మార్గుడు తన దుర్మార్గత నుండి మరల బ్రదుకుట వలన నాకు సంతోషము కలుగును."

మనము కూడ రాహాబువలె పాపులమును, లోకముచే ద్వేషించబడిన వారముగా యున్నాము. 2 పేతురు 3:7. అయితే యిప్పుడున్న ఆకాశమును, భూమియు, భక్తిహీనుల తీర్పును నాశనము జరుగు దినమువరకు అగ్నికొరకు నిలువ చేయబడినదై అదే వాక్యము వలన భద్రము చేయబడియున్నవి. మనము కూడ నాశనము నుండి తప్పించబడి, రక్షించబడగలుగునట్లు రాహాబువలె దేవుని యందు విశ్వాసముంచి, క్రియారూపకమైన జీవితములు జీవించాలి (రోమా 10:14). వారు విశ్వసించనివానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు? కనుక మనకు విశ్వాసము కలుగునట్లు దేవుని వాక్యమును వినుట మిక్కిలి అవసరము. దేవుని వాక్యము బోధింపబడే ప్రతి సమావేశమునకు హాజరగుట అవసరము. ప్రతి దినము దేవుని పరిశుద్ధవాక్యమును చదువుట అవసరము. జలప్రళయమును గూర్చి చెప్పబడినపుడు వారు నమ్మలేదు. కనుక నశించిరి. "మీరు వినువారుమాత్రమై యుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్యప్రకారం ప్రవర్తించువారునై యుండుడి" (యాకోబు 1 ; 22).

## విధేయులు కావాలి

హెబ్రీ 11:31-విశ్వాసమునుబట్టి రాహాబను వేశ్య వేగుల వారిని సమాధానముగ చేర్చుకొనినందున అవిధేయులతో పాటు నశింపకపోయెను. యెరికో పట్టణములో రెండు రకాలైన ప్రజలున్నారు. వారు 1. దేవునికి విధేయులైన రాహాబు, ఆమె యింటివారు. 2. దేవునికి అవిధేయులైన ప్రజలు.

హెబ్రీ 11:31లో దేవునికి విధేయులైనవారు రక్షింపబడినట్లును,

అవిధేయులైనవారు నశించినట్లును మనము గ్రహించగలము. లోతు భార్య దేవుని మాటలు వినినప్పటికిని ఆమె విధేయత చూపనందున ఉప్పు స్థంభమయ్యింది. ప్రకటన 2:10-మరణమువరకు నమ్మకముగా నుండుము. నేను నీకు జీవకిరీటమిచ్చెదను అని ప్రభువైన యేసు చెప్పుచున్నారు.

యెహోషువ 6:25 – ఆమె నేటివరకు ఇశ్రాయేలీయుల మధ్య నివసించుచున్నది. దేవునికి విధేయురాలగుటచే రాహాబు గొప్ప దీవెన పొందగలిగింది. తన తండ్రి యింటివారి నందరిని రక్షించుకొనగలిగింది. ఆమె వంశమునుండియే ప్రభువైన యేసు జన్మించెను.

—కవిత గూటం, కాకినాడ.

---

## నీ ప్రేమను పరీక్షించుకో

### ( Test your Love )

నీ దేవుడైన యెహోవాను పూర్ణ ఆత్మతోను, పూర్ణ హృదయముతోను, పూర్ణమనస్సుతోను సేవింపవలెనని ప్రభువు మనకు నేర్పెను. అవిభక్తహృదయంతో మనం దేవుని ప్రేమించాలి, నిన్ను నీవే పరీక్షించుకో.

1. మనం హృదయ పూర్వకంగా ప్రేమించే వారి సమక్షంలో యుండడానికి కోరుకొంటాము. అయితే ఆరాధనలో దేవునితో యుండడానికి కోరుకొనుచున్నామా ? (మత్త 18 : 20).

2. మనం ప్రేమించు వారికి కానుకలు, బహుమతులు సమర్పిస్తాం. అయితే మనం అభివృద్ధి జెందిన కొలది దేవుని సేవకు కానుకల నిచ్చుచున్నామా ? (1 కొరింథీ 16 : 1-2; 2 కొరింథీ 8 : 7).

3. మనం ప్రేమించు వారితో తరుచు సంభాషిస్తాం. వారితో మాట్లాడుతాం, వారు చెప్పేది వింటాం. అయితే మనం దేవునితో సంభాషించుచున్నామా? ఆయన మనతో మాట్లాడు నప్పుడు విను చున్నామా? (లూకా 18 : 1; కీర్త 1 : 1, 2).

4. మనం ప్రేమించువారితో కలిసి తిని త్రాగుటలో ఆనందాన్ని అనుభవిస్తాం. అయితే ప్రభువుతో కలిసి భుజించే (ప్రభురాత్రి భోజనం) సందర్భాలన్నిటినీ వినియోగించు కొనుచున్నామా? (లూకా 22 : 29, 30).

5. మనం ఒకరిని ప్రేమించునప్పుడు, వారికి సన్నిహితులైన వారిని కూడ ప్రేమిస్తాం. అయితే మనం దేవుని బిడ్డలను ప్రేమించు చున్నామా? ఆయన బిడ్డలనందరినీ నిజంగా ప్రేమించుచున్నామా? (1 యోహాను 4 : 11, 20, 21).

6. మనం ప్రేమించువారిని సంతోష పెట్టుటకు ప్రయత్నిస్తాం. అయితే దేవుని సంతోష పెట్టుటకు మనం శాయశక్తులా ప్రయత్నించు చున్నామా? (యోహాను 14 : 15).

ఈ చిన్న పరీక్షలో నీ ఫలిత మెట్లున్నది? నీ ప్రేమను మరొక సారి పరీక్షించుకో.

---

## యేసు జీవ మిచ్చును!

## ( Jesus Gives Life! )

"ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను" (యోహాను 1 : 4).

1. యేసు సృష్టిలో జీవము నిచ్చెను :
   యోహాను 1:1-3; కొలస్స 1:16-17; హెబ్రీ 1 : 2-3.

2. యేసు బాప్తిస్మములో నూతన జీవము నిచ్చును :
యోహాను 3 : 3-5; 2 కొరింథీ 5 : 17; రోమా 6 : 3-4;
గలతీ 3 : 26, 27; 1 పేతురు 1 : 22-25.

3. పునరుత్థానములో యేసు నిత్యజీవము నిచ్చును :
యోహాను 5 : 28-29; 11 : 25; 1 కొరింథీ 15 : 52
1 థెస్స 4 : 16-17.

4. "ఆ క్రీస్తు యేసు, మరణమును నిరర్థకముచేసి జీవమును, అక్షయతను సువార్త వలన వెలుగులోనికి తెచ్చెను" (2 తిమో 1 : 10).

---

*From*
**SATYA WAKKU**
**P.O. Box. 80**
**KAKINADA-533 001**

No.

To
..............................
..............................
..............................
..............................